క్లుప్తంగా

రాష్ట్రాభివృద్ధికి విఘ్నాలు తొలగాలి


మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట : బుద్ధికి, సిద్ధికి నాథుడైన వినాయకుడు ఈ రాష్ట్రంలోని అన్ని రంగాలలో అభివృద్ధి కావడానికి విఘ్నాలంటిని తొలిగించాలని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలను తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో దేశంలోనే అత్యధిక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వంగా ప్రశంసలు, గుర్తింపులు పొందిందన్నారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా ముందుకు సాగాలని, ముఖ్యమంత్రికి వినాయకుని ఆశీస్సులు కలగాలని ఆయన కోరారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి


విశ్వకర్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

రాయచోటి టౌన్ : రాయచోటి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆది దేవుడు విశ్వకర్మ

సకల కళల ఆది దేవుడు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ అని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదివారం ఆయన ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. విశ్వకర్మ దేవలోకాన్ని నిర్మించిన భవనశిల్పిగా, వాస్తు శిల్పిగా, స్థపతిగా, దేవతులు ఆకాశాన విహరించే పుష్పక విమానాలు, ఆయుధాలు, వివిధ రకాల సువర్ణ ఆభరణాలు పనిమునిట్లను సృష్టించిన రూప శిల్పి విశ్వకర్మ భగవానుడని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయ నిర్మాణాలు నాగరికతకు నిలయాలు


భూమి పూజ చేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

సంబేపల్లె : ఆలయ నిర్మాణాలు నాగరికతకు నిలయాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దేవపట్ల సమీపంలో కొలువైన శ్రీ దేవపట్ల అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

నివాళి

రామాపురం : మండలంలోని చిట్లూరు గ్రామం ఏకిలపల్లెకు చెందిన గాలివీటి రామసుబ్బారెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి మృతుడి స్వగృహానికి చేరుకొని మృతదేహానికి నివాళి అర్పించారు. ఆయనతోపాటు ఎంపీపీ గడికోట జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ భూమరాపు, రామాంజినేయులు, ఆదిరెడ్డి, వెంకటరమణ, శంకర్‌రెడ్డి, రామచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సుఖసంతోషాలే ధ్యేయంగా పాలన

- హామీలను నెరవేర్చడంలో ఆదర్శంగా సీఎం జగన్ పరిపాలన
- గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి


లక్కిరెడ్డిపల్లె: ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న దొమ్మర కుల సంఘం సభ్యులు


చిన్నమండెం: ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం : సంక్షేమ పథకాలతోనే పేదల అభివృద్ధి జరుగుతోందని వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. చిన్నమండెం మండలం వండాడి గ్రామంలో ఆదివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. తొట్టికాడ కురవపల్లి, కాయలవాండ్లపల్లి, తూర్పుపల్లె, గాండ్లపల్లి, హరిజనవాడ, సాయినగర్, కదిరివాండ్లపల్లి, ఎర్రగట్లవాండ్లపల్లి, వండాడి, మారగానిపల్లి, మాలపల్లి, ఉప్పరపల్లిలలో శ్రీకాంత్‌రెడ్డి గడప గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ, సమస్యలపై ఆరా తీస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందడం లేదని దృష్టికి తీసుకొచ్చిన వారి ఎదుటే అధికారుల ద్వారా పరిష్కార మార్గాన్ని తెలియజేశారు. వీధులలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ఆయన ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన సాగుతోందన్నారు. సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దేశంలోనే ఆదర్శవంతంగా సీఎం జగన్ నిలుస్తారన్నారు.

ముస్లింలకు రిజర్వేషన్ల ఘనత వైఎస్ఆర్‌దే

తూర్పుపల్లె, ఉప్పరపల్లెలలో శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలకు ఇంటింటా ఆత్మీయ స్వాగతాలు లభించాయి. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు, జగన్ పాలనలో ఉర్దూను అధికార భాషగా గుర్తించారన్నారు. మౌజాం, ఇమామ్‌లకు గౌరవవేతనాలను అందిస్తున్నారన్నారు. మైనార్టీ సబ్ ప్లాన్ తదితర ఎన్నో పథకాలను సీఎం జగన్ అందిస్తున్నారంటూ ముస్లిం కుటుంబాలు శ్రీకాంత్‌రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. సీఎం జగన్ పాలనలో చేనేతకు చేయూత లభించిందని ఎర్రగట్లవాండ్లపల్లెలో తొగట వీర క్షత్రియులు తెలిపారు. చేనేత కార్మికుల స్థితిగతులను మార్చి వారికి మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు జగనన్న ప్రభుత్వం ఇప్పటి వరకు నాలుగు విడతలు వరుసగా ఆర్థికసహాయం అందించిందని చేనేతలు తెలిపారు. అనంతరం తూర్పుపల్లెలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డిలు ప్రారంభంలో పాల్గొన్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధరెడ్డి, సర్పంచుల అధ్యక్షుడు ముసల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రంగారెడ్డి, భూషణ్‌రెడ్డి, అశోక్ రెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి, సర్పంచులు లక్ష్మీరెడ్డి, అఫ్రోజ్, నజీర్ అహమ్మద్, లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీలు శ్యామ్‌చంద్ర, వెంకటప్పనాయుడు, ఏజాస్ అలీఖాన్, రెడ్డివరప్రసాద్, చుక్కా అంజనప్ప, నాయకులు ధనుంజయరెడ్డి, బాబురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కొండారెడ్డి, చోటు, రెడ్డి దర్బార్, గఫార్, రమణ, భాస్కర్‌నాయక్, దర్బార్, యహియాఖాన్, బాబురెడ్డి, రాము, రెడ్డిప్రసాద్, కుమార్, అంజనమ్మ, ప్రమీల, మస్తాన్, చంద్రారెడ్డి, సుధాకర్, భాస్కర్, రామచంద్ర, ప్రతాప్‌రెడ్డి, సాయిపీర్, శ్రీనాథ్‌రెడ్డి, శివారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మహేంద్రారెడ్డి, రెడ్డయ్య, ప్రభాకర్‌రెడ్డి, రాజారెడ్డి, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా – అమరనాథరెడ్డి

రాయచోటి : అన్నమయ్య జిల్లాలో వైఎస్ఆర్‌సీపీ అభివృద్ధికి తనవంతుగా కష్టపడతానని జేసీఎస్ కోఆర్డినేటర్ కేతంరెడ్డి అమరనాథరెడ్డి అన్నారు. ఆదివారం తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని అమరనాథరెడ్డి దుశ్శాలువాతో సత్కరించారు. నాపై నమ్మకం ఉంచి పార్టీ అప్పగించిన బాధ్యతలను తప్పకుండా ఆచరిస్తానన్నారు.

దొమ్మరులను ఎస్టీ జాబితాలో చేర్చండి

లక్కిరెడ్డిపల్లి : దొమ్మర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం జిల్లా నాయకులు శేఖర్, హరికృష్ణలు పేర్కొన్నారు. దొమ్మరకులం సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఆదివారం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డిని కలిసి వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దొమ్మర కుల సంఘ సభ్యులు మాట్లాడుతూ గతంలో దొమ్మర కులం ఎస్టీ జాబితాలో ఉండేదని, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రభుత్వం ఎస్టీ కులం నుంచి బీసీ–ఏ జాబితాలోకి చేర్చి తమ కులానికి తీవ్ర అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుంచి తమ కులానికి సరైన రాయితీలు గానీ, ఉద్యోగ అవకాశాలు గానీ, రాజకీయ రంగంలో రిజర్వేషన్లు గానీ లేకుండాపోవడంతో తాము పూర్తిగా వెనుకబడి దుర్భర జీవితాలను గడుపుతున్నామని వారు అన్నారు. ఈ విషయాలను ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారన్నారు.

దశాబ్దాల సమస్యకు లభించిన పరిష్కారం


నందలూరు బస్టాండు కూడలిలో నిర్మించిన సులభ్ కాంప్లెక్స్

నందలూరు(రాజంపేట) : కడప – రేణిగుంట నేషనల్ హైవేలోని నందలూరు బస్టాండు సర్కిల్‌లో నిత్యం వందలాది మంది ప్రయాణికులు ఎదుర్కొంటున్న దశాబ్దాల సమస్యకు ఆదివారం పరిష్కారం లభించనుంది. నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతీ సర్పంచి జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో శరవేగంతో నిర్మితమైన సులభ్ క్లాంపెక్స్‌ను ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో బస్టాండు సర్కిల్‌లో ప్రయాణికులు అనేక మంది మలమూత్ర విసర్జన అనేక ఇబ్బందులకు గురయ్యేవారు. దీనిని దృష్టిలో ఎంపీపీ మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 8లక్షలను మంజూరు చేశారు. సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం కావడంతో పలువురు ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీ రామాలయం
నల్లగుట్టపల్లి (గ్రా), రామాపురం (మం)
అన్నమయ్య జిల్లా.
e-Procurement Tender
NIT No.P1/COE/247/2023-13, Dt:02.08.2023
దేవాలయ పునర్నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్ సైట్‌ను చూడగలరు. (ఇతన్లు : ధర్మకర్త)

మెరుగైన పునరావాసానికి కృషి

– ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు


పనులను పరిశీలిస్తున్న కొరముట్ల శ్రీనివాసులు

ఓబులవారిపల్లె : మంగంపేట కాపుపల్లె, హరిజనవాడ, అరుంధతివాడ గ్రామాల ప్రజలకు మెరుగైన పునరావాసానికి జిల్లా కలెక్టర్, ఏపీఎండీసీ అధికారులతో చర్చిస్తూ పనులు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ముక్కావారిపల్లె పంచాయతీలో కాలుష్య గ్రామాల ప్రజలకు నిర్మిస్తున్న ఆర్ఆర్ – 5 లే అవుట్‌ను కొరముట్ల పరిశీలించారు. దళితవాడ గ్రామానికి సంబంధించి నిర్మిస్తున్న వాటర్ హెడ్ ట్యాంక్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్ఆర్–5లో ఏర్పాటు చేస్తున్న ప్లాట్‌ల గురించి ప్లాన్ ద్వార అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ రాజీ పడకుండా మెరుగైన పునరావాసం కోసం అన్ని పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పార్కు నిర్మాణం, మౌలిక సదుపాలయ పనులను ఆయన పరిశీలించారు. అంతకు ముందు మంగంపేట ఉప సర్పంచ్ కొలూరు మధుసూదన్‌రెడ్డి కొరముట్లను శాలువా, పూలమాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో సీపీఓ సుదర్శన్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ జి.సుధాకర్ రాజు, సీహెచ్ రమేష్, అధికారులు పాల్గొన్నారు.

‘మోడీ హయాంలో దేశం అభివృద్ధి’


రాజంపేట టౌన్: పేదలకు భోజనం వడ్డిస్తున్న బీజేపీ నాయకులు


సంబేపల్లెలో మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తున్న దృశ్యం

లక్కిరెడ్డిపల్లి : భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 73వ జన్మదిన వేడుకలను ఆదివారం లక్కిరెడ్డిపల్లిలో బీజేపీ పార్టీ నాయకులు బాలాజీయాదవ్, వెంకటరామరాజుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పంచిపెట్టారు. అలాగే పండ్లు, బ్రెడ్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశం ఎంతో పురాగాభివృద్ధి సాధించిందని, రైతుల పక్షపాతిగా ప్రధాని నరేంద్రమోడీ నిలిచారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయులు, హరిబాబు, జగదీష్, మహేష్, విష్ణు పాల్గొన్నారు.

రాజంపేట టౌన్ : ప్రధాని నరేంద్రమోడీ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆదివారం స్థానిక పాత బస్టాండు సర్కిల్‌లో బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోతుగుంట రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ వరకు మోడీ పేరిట వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పట్టుపోగుల ఆదినారాయణ, ప్రభావతి, నాగరాజు, తోట నగేష్, రేణుప్రసాద్‌రాజు, గాదెల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంబేపల్లె : మండల పరిధిలోని ప్రకాశ్‌నగర్ కాలనీలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ పుట్టినరోజు వేడుకలను రాయచోటి బీజేపీ కన్వీనర్ శివ గంగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక చవితి రోజున అందరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని తెలియజేస్తూ గణనాథుని మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు మెండు


జీవామృతం తయారు చేస్తున్న అధికారి నాగరాజ

సిద్దవటం : వరి పంటకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి ద్రవ జీవామృతాన్ని తయారు చేశామని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజ తెలిపారు. మండలంలోని మాచుపల్లె గ్రామంలో ఆదివారం ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి క్షేత్ర పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రైతులు పండించిన బెండ, మిరప, పంటలలో రసం పీల్చు పురుగుల నివారణకు జిగురు పూసిన పసుపు, నీలం పల్లాలను అమర్చామన్నారు. మల్లు జగన్‌మోహన్‌రెడ్డి వరి పంటకు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు పేడ, మూత్ర, ఇంగువ ద్రావనం తయారీ చేసి మురగబెట్టి పిచికారీ చేసినట్టు పేర్కొన్నారు. ఈ ఇరువురి రైతుల విధానాలను, ఫలితాలను ప్రత్యక్షంగా చూసి ఎస్.సుబ్బారెడ్డి తన చెండుమల్లె, బెండ పంటలలో ప్రకృతి వ్యవసాయం చేపట్టేందుకు ఆసక్తి కనబరిచారన్నారు. విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకం వలన పెట్టుబడి వ్యయం పెరిగి వ్యసాయం గిట్టుబాటు కాకపోవడమే గాకుండా మనుషులు అనారోగ్యాలకు గురై బీపీ, షుగర్, క్యాన్సర్, కళ్లజబ్బులు, చర్మవ్యాధుల బారీన పడుతున్నారన్నారు. పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుంది. జీవ వైవిధ్యం తగ్గి పోతుందన్నారు. భూమిలో భూసారం తగ్గి ఉత్పాదక సామర్థ్యం తగ్గి చౌడు భూములుగా మారిపోతున్నాయన్నారు. భూమి, భౌతిక, రసాయనిక మార్పులకులోనై జీవం కోల్పోతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే ప్రకృతి వ్యవసాయ విస్తరణలకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ సిబ్బంది జనార్దన్, చంద్రకళ, భాగ్యలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్
E.P. No.19/2018 in O.S No. 174/2017
తొనగిరి పెద్దయ్య తండ్రి చిన్న సుబ్బారెడ్డి 50 వ్యవసాయము D.No.3/226 చిన్న రావిడి వీధి టౌన్ అండ్ మండల్ వైఎస్సార్ జిల్లా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా... DHR
Vs
1. తాడిపత్రి ప్రఫుల్లిప్రభం భర్త తిరుపాలు, 27 సంవత్సరాలు హిందూ
2. తాడిపత్రి తిరుపాలు తండ్రి సుబ్బన్న, 32 సంవత్సరాలు, బిజినెస్, నివాసము D.No.1/32 రవిగ పాలెం ప్రస్తుతం నివాసము D.No.4/67 W 6 ఉస్మాన్ నగర్ రాజంపేట టౌన్ అండ్ మండల్ వైఎస్సార్ జిల్లా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా.
...JDR No. 1 & 2
వేలము ప్రకటన
పై కోర్టులో జరుపబడిన E.P నందు దిగువ షెడ్యూల్ ఆస్తిని 04.10.2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు వేలం వేయబడును కావున వేలం దారులు పై తేదీన పైకోర్టు నందు హాజరై వేలంలో పాల్గొనవచ్చును వేలంపై ఎవరికైనా అక్షేపణలు ఉన్న ఎడల తెలుపు కోరడమైనది.
షెడ్యూల్
వైయస్సార్ జిల్లా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ డిస్ట్రిక్ట్ రాజంపేట మున్సిపాలిటీ మరియు గ్రామ పొలం బలిజ పల్లి పరిధిలోని 7 వ వార్డు నందు ఇంటి నెంబర్ 7/137D గల ఇంటికి సమీపంలో సర్వే నంబర్ 457/5 నైకి 0.03 సెంట్లు 180 చదరపు గజములు (0.013H).
చెక్కుబంది వివరములు : తూర్పు : కొవ్వల రంగయ్య ఖాళీ జాగా, పడమర : రోడ్డు, ఉత్తరం : దస్నాపి రామక్క గారికి చెందిన ఖాళీ స్థలము, దక్షిణం : ఆకేపాటి రవి ఖాళీ స్థలం
జాగా కొలతల వివరములు : తూర్పు పడమర– ఉత్తర దిశలో 53 అడుగుల 03 అంగుళాలు (16.18 M), దక్షిణ దిశలో 48 అడుగుల 07 అంగుళాలు (14.76 M), ఉత్తర– దక్షిణం –తూర్పు దిశలో 27 అడుగుల 05 అంగుళాలు (8.36 M), పడమర దిశలో 27 అడుగులు (8.20M), జరిగి 153.91 చదరపు గజ విస్తీర్ణము గల ఖాళీ జాగా మాత్రమే
DHR Value: 3,00,000/-, Court Ameena Value : 5,00,000/-
దానరి నరసింహులు, అడ్వకేట్, నందలూరు. 8330958586

భూసార పరీక్షల ఆధారంగా పంటల ఎంపిక

ఓబులవారిపల్లె : భూసార పరీక్షల ఆధారంగా రైతులు పంటలను ఎన్నుకోవాలని అనంతరాజుపేట వైఎస్సార్ ఉద్యానవన కళాశాల శాస్త్రవేత్త సందీప్‌నాయక్ పేర్కొన్నారు. ఆదివారం ముక్కావారిపల్లె టీటీడీ కల్యాణ మండపంలో కోరమండల్ సంస్థ అరటి సాగుపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ నాయక్ మాట్లాడుతూ అరటి రైతులు ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. తిరుపతి నిమ్మ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్త శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిమ్మతోటల్లో తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. మామిడిలో పోషక యాజమన్యం నీటి యాజమన్య చర్యలు అవలంబించాలని చెప్పారు. కోరమాండల్ సీనియర్ అసోసియేట్ పీవీ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ అరటి సాగుకి సాధారణ డ్రిప్ ఎరువుల కంటే ఫిట్సాల్ 1, ఫిట్సాల్ 2 గ్రేడ్‌ను వినియోగించాలని తెలియజేశారు. అనంతరం వైఎస్సార్ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ముక్కా సాయివికాస్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ టి.సుధాకర్‌రెడ్డి, ఎల్‌జేస్ మాధవన్, ఏ.నసీరెడ్డి, బి.శివారెడ్డి , కొమ్మూరు శ్రీనివాసులరెడ్డి, కొమ్మూరు మల్లేశ్వరి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బతికున్నవారి ఓట్లను తొలగించడం నీచమైన చర్య

సిద్దవటం : రాజంపేట నియోజకవర్గంలోని వైఎస్ఆర్‌సీపీకి చెందిన వేల సంఖ్యలో ఓటర్లను బ్రతికి ఉండగానే వారి ఓట్లను తొలగించడం నీచమైన చర్య అని వైఎస్ఆర్‌సీపీ సిద్దవటం మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి ధ్వజమెత్తారు. మండల కేంద్రమైంలోని వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ టీడీపీ నాయకుడు బత్యాల చెంగల్‌రాయుడు తన అప్రజాస్వామిక ఆలోచనలను ఇప్పటికైనా మానుకుంటే బాగుంటుందన్నారు. చెంగల్‌రాయుడు చేతనైతే ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల విశ్వాసాన్ని పొందే ప్రయత్నం చేయాలి గానీ, ఇలా దొడ్డిదారి చర్యలకు పాల్పడుతూ నియోజకవర్గం వ్యాప్తంగా మా పార్టీకి చెందిన అనేక మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు ప్రయత్నించడం నీచమైన చర్య అన్నారు. వైఎస్ఆర్‌సీపీ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు శోభన్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీ అదినేత చంద్రబాబునాయుడు అవినీతికి పాల్పడి కటకటాలు లెక్కిస్తున్నాడని ఇప్పటికైనా మీరు బుద్ధి తెచ్చుకొని అప్రజాస్వామిక చర్యలను మానుకుంటే బాగుంటుందని హితవు పలికారు. కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హరిహర పాఠశాలలో గణేషుడికి పూజలు


మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజలు చేస్తున్న విద్యార్థులు

ఓబులవారిపల్లె : మండలంలోని యల్లాయపల్లె పంచాయతీలోని చిన్మయ ఆశ్రమం హరిహర ఉన్నత పాఠశాలలో ఆదివారం వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మన సంస్కృతి సంప్రదాయలను విద్యార్థులకు తెలియజేస్తూ వేదమంత్రాలతో నియమనిష్ఠలతో విఘ్నేశుడికి పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

ఆలయాల్లో అమ్మవారికి అభిషేకం

సంబేపల్లె : మండల కేంద్రంలోని దేవరరాయి నల్లగంగమ్మ ఆలయంలో ఆదివారం అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ముందుగా వేపాకులతో ఆలయ ప్రాంగణమంతా శుద్ధి చేశారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చకులు, అభిషేకాలు చేశారు. అనంతరం దసరా ఉత్సవాల నిర్వహణపై సమీక్ష జరిపారు.

లక్కిరెడ్డిపల్లి : వర్షాలు కురిపించి కరుణించవమ్మా గంగమ్మతల్లీ అంటూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనంతపురం గంగమ్మకు ఆదివారం గ్రామ బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రావణమాసం ముగియడంతో వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు.

గ్రామాలకు తరలిన గణనాథులు


పెనగలూరు: దిగువ సిద్ధవరంకు ట్రాక్టర్‌పై గణనాథుడిని తరలిస్తున్న దృశ్యం


రామాపురం: పూజలకు గ్రామాలకు తరలిస్తున్న గణనాథుడి ప్రతిమ

రామాపురం : వినాయ చవితి పండుగను పురస్కరించుకొని గణనాథుల ప్రతిమలను కొలువు తీరడానికి గ్రామాలకు తరలిస్తున్నారు. కడప, రాయచోటి తదితర ప్రాంతాల నుంచి భారీ వాహనాలలో గణనాథుల ప్రతిమలను తరలిస్తున్నారు. ఈ ఏడాది చవితి సోమ, మంగళవారాలలో రావడంతో ప్రత్యేకంగా రెండు రోజులు పూజలు జరుగనున్నాయి. వినాయక మండపాల ఏర్పాటుతో గ్రామాల్లో పండుగశోభ కనిపిస్తోంది.

పెనగలూరులో..

పెనగలూరు : వినాయక చవితి సందర్భంగా మండలంలో ప్రతి గ్రామంలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తుండటంతో ఆదివారం సాయంత్రం గ్రామాలకు వినాయక విగ్రహాలను తరలించారు. గ్రామాలకు తరలించేటప్పుడు భక్తులు మేళతాళాలు, కోలాటాలతో విగ్రహాలను తీసుకెళ్లారు. సోమవారం ఉదయం వేద పండితులతో పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

పుల్లంపేట: మండల కేంద్రంలో వాడవాడలా ప్రతిష్ఠించిన వినాయకుడి మండపాలను నిర్వాహకులు ముస్తాబు చేశారు. నేడు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కమిటీ సభ్యులు వినాయక విగ్రహాల ఏర్పాట్లకు రంగం సిద్ధం చేసుకున్నారు. వినాయక మండపాలను విద్యుద్దీపాలతో ఎంతో సుందరంగా అలంకరించారు. మహిళలు ఆదివారం స్వామి వారికి సమర్పించేందుకు పెద్దఎత్తున పుష్పాలు, అరటి పండ్లు కొనుగోలు చేశారు. చవితి వేడుకలు ఈ ఏడాది అత్యంత ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

కోర్కెలు తీర్చే వరసిద్ధి వినాయకుడు


రాజంపేట టౌన్: వరసిద్ధి వినాయకుడి మూలవిరాట్

రాజంపేట టౌన్ : పట్టణంలోని కసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి నగర్‌లో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయకుడు కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా విరాజిల్లుతున్నారు. రెండు దశాబ్దాల క్రితం ఆ ప్రాంత ప్రజలు ఆలయాన్ని నిర్మించి స్వామివారిని కొలువుదీర్చారు. అప్పటి నుంచి నిత్యం దూపదీప నైవేద్యాలతో విశేష పూజలు చేస్తున్నారు. అనతి కాలంలోని ఆలయం రాజంపేటతోపాటు పరిసర ప్రాంతాల్లోనూ విశిష్టతను సంతరించుకుంది. ఒక్కసారి పూజించినా సకల శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. దీంతో ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేస్తున్నారు. ఎంతో విశిష్టత సంతరించుకున్న ఇక్కడి ఆలయం చవితి వేడుకలకు ముస్తాబైంది. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని సోమవారం వేకువజాము నుంచే స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. పెద్దఎత్తున తరలి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

మట్టి ప్రతిమల పంపిణీ


రాజంపేట టౌన్: విగ్రహాలను పంపిణీ చేస్తున్న వాసవీ సేవా ట్రస్ట్ సభ్యులు

రాయచోటి టౌన్ / రాజంపేట టౌన్ : వినాయక చవితి సందర్భంగా పలు స్వచ్ఛంద సంస్థలు గణనాథుని 2000 మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఆదివారం రాయచోటిలో జరిగిన కార్యక్రమంలో మానవత ఆధ్వర్యంలో అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. అలానే రాజంపేటలోని వాసవీ వాసవీ కాంప్లెక్స్ ప్రాంగణంలో ఆదివారం వాసవీ సహృదయ సేవా ట్రస్ట్ ప్రతినిధులు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.


రాయచోటి టౌన్: మట్టి గణనాథులను అందజేస్తున్న అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి

